teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 10 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 10 జూన్ 2025 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఓయు పరిధిలో Ph.D. ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలు విడుదల



హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): ఓస్మానియా యూనివర్సిటీ పరిధిలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన Ph.D. ఎంట్రన్స్ పరీక్ష ఫలితాలు సోమవారం విడుదల అయ్యాయి. మొత్తం 49 విభాగాల కోసం 9,747 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీటికి సంబంధించిన పరీక్షలు ఏప్రిల్ 25 నుంచి 27 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ రూపంలో నిర్వహించారు. 7,907 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా వారిలో 4,950 మంది పరీక్షల్లో అర్హత సాధించారు. కాగా వీరందరికీ ర్యాంక్ కార్డులు పోస్టు ద్వారా పంపిస్తామని ఓయూ అధికారులు పేర్కొన్నారు. వీటి కౌన్సిలింగ్ జూలై మొదటి వారంలో నిర్వహించే అవకాశం ఉందన్నారు. మరిన్ని వివరాల కోసం www.ouadmissions.comను సందర్శించాలని తెలియజేశారు.




## కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

పలు ఓటరు రోలింగ్ నెంబర్లను విడుదల చేయనున్నట్లు ప్రకటన

ఈ నిర్ణయాన్ని స్వాగతించిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

.. వివరాలు 2లో



తెలంగాణలో అమిత్ షా

## తెలంగాణ పర్యటన ఖరారు

ఈ మేరకు కార్యాలయం నుంచి అధికారిక ప్రకటన విడుదల

.. వివరాలు 2లో



తెలంగాణలో తీవ్ర కలకలం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు విచారణ సుదీర్ఘంగా కొనసాగింది. డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) సుమారు 8 గంటలపాటు ఆయన్ని ప్రశ్నించి వాంగ్మూలం నమోదు చేసింది. అయితే, విచారణలో ప్రభాకర్‌రావు సిట్ అధికారులకు సమాధానాలు ఇవ్వకపోగా, పలు ప్రశ్నలకు ఎదురు ప్రశ్నలు వేసినట్లు సమాచారం. ఈ నెల 11న మరోసారి విచారణకు హాజరు కావాలని సిట్ ఆయన్ని ఆదేశించింది.

# నాపై ఆధారాలు చూపండి..

### ఫోన్ ట్యాపింగ్ కేసులో సూత్రధారి విచారణ ముగింపు





పనంతా.. పైఅధికారులకు తెలుసు

సిట్‌కు ప్రభాకర్‌రావు ఎదురు ప్రశ్నలు

హార్డ్ డిస్క్‌లపై మౌనం..

మరోసారి విచారణకు హాజరు కావాలని ఆదేశం

తెలంగాణ రాష్ట్రంలో పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారి, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు విచారణ సుదీర్ఘంగా ముగిసింది. సుమారు 8 గంటలపాటు డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఆయన్ని ప్రశ్నించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు తెలుస్తోంది.




# లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

ఉన్నోళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం




తెలంగాణ బ్యూరో, జూన్ 09 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని, ఉన్నోళ్లు ఆశించినావాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపా లిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలే పల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసి ఆయన మాట్లాడారు. ప్రజలు ఏరికోరి తె చ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర

మిగతా 2 లో

## మరోసారి రెచ్చిపోయిన సైబర్ మోసగాళ్ళు

సిమ్ కార్డ్ బ్లాక్ అవుతుందని సందేశాలు

బీఎస్ఎన్ఎల్ మీద కన్నేసిన సైబర్ నేరగాళ్ళు






## కాళేశ్వరం కమిషన్ ఎదుట ముగిసిన హరీష్ రావు విచారణ

దాదాపు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన కమిషన్ చైర్మన్

అనంతరం హుటాహుటిన కేసీఆర్ ఫామ్‌హౌజ్ కు హరీష్‌రావు

హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): కాళేశ్వరం కమిషన్ ఎదుట బీఆర్ఎస్ కీలక నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు విచారణ ముగిసింది. దాదాపు 40 నిమిషాల పాటు హరీష్ రావును కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రాజెక్టు రీడిజైనింగ్

మిగతా 2 లో

బోనాల పండుగకు సిద్ధమవుతున్న

## జంట నగరాలు



ఈ నెల 26 నుంచి ఆషాఢ బోనాల వేడుకలు

గోల్కొండ మహంకాళి ఆలయం నుంచి స్టార్ట్

రూ.20 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం

హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగరాలు బోనాల పండుగకు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 26 నుంచి ఆషాఢ బోనాల వేడుకలు ప్రారంభమై నెలరోజుల పాటు జరగనున్నాయి. తొలుత గోల్కొండ జగదాంబ

మిగతా 2 లో



యోగా డే హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తున్నాం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం

.. వివరాలు 2లో

## స్కూళ్ల వాహనాలు తప్పక ఫిట్నెస్ కలిగి ఉండాలి



రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నవి 25,677 స్కూల్ బస్సులు

17,020 బస్సులకు మాత్రమే ఫిట్‌నెస్ లు

15 ఏండ్లు దాటిన బస్సులు రోడ్లపై తిరగొద్దు

రవాణాశాఖ విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ హెచ్చరికలు

## సామాన్య, మధ్య తరగతి ఉద్యోగులకు ఆర్టీసీ బిగ్ షాక్

బస్ పాస్ రేట్లను 20% పెంచుతూ యాజమాన్యం నిర్ణయం

హైదరాబాద్, జూన్ 09 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్ నగర వ్యాప్తంగా ఉన్న సామాన్య, మధ్య తరగతి ఉద్యోగులకు ఆర్టీసీ బిగ్ షాక్ ఇచ్చింది. గ్రీన్ మెట్రో ఏసీ, ఆర్డినరీ బస్ పాస్ రేట్లను పెంచుతూ ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయం తీసుకుంది. బస్ పాస్

మిగతా 2 లో



## అర్చక, ఉద్యోగ సంక్షేమం కోసం ప్రత్యేక నిధి ఏర్పాటు

అర్చకుల చిరకాల కోరికను తీర్చిన మంత్రి కొండా సురేఖ

ఈ మేరకు ఉద్యోగ సంక్షేమ నిధి పోస్టర్ రిలీజ్



02



02

## మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాట

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి, రవాణా శాఖ మంత్రి వెల్లడి

